ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
5
పార్వతీపురం మన్యం
జిల్లా వార్తలు
శుక్రవారం 16 ఆగస్టు 2024





పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి సంధ్యారాణి

అభివృద్ధే అజెండా

- జిల్లాను అన్ని రంగాల్లో ప్రగతి పథంలో నడిపిస్తాం
- భూ సమస్యల పరిష్కారానికి సెప్టెంబర్‌లో రెవెన్యూ సదస్సులు
- ఆయిల్‌పామ్ సాగుకు ప్రోత్సాహకాలు
- డోలీ మోతలు ఇక ఉండవు
- ప్రతి ఇంటికీ తాగునీరు
- సీతంపేట అడ్వంచర్ పార్క్ అభివృద్ధికి నిధులు
- ఏనుగుల సమస్యకు త్వరలోనే పరిష్కారం
- మంత్రి గుమ్మిడి సంధ్యారాణి
- ఘనంగా 78వ స్వాతంత్ర్య వేడుకలు
- ఆకట్టుకున్న సంస్కృతిక ప్రదర్శనలు



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మంత్రి సంధ్యారాణి, పక్కన కలెక్టర్, ఎస్పీ



(పార్వతీపురం ఆంధ్రజ్యోతి)

రాష్ట్రాన్ని, జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి చెప్పారు. రానున్న వంద రోజుల కాలంలో జిల్లా ప్రగతికి అవసరమైన కార్యాచరణకు ప్రణాళిక రూపొందించామన్నారు. పార్వతీపురం జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా సంధ్యారాణి హాజరయ్యారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. తొలుత మంత్రికి కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, ఎస్పీ మాధవరెడ్డి స్వాగతం పలికారు. పోలీస్ వందనాన్ని స్వీకరించాక మంత్రి సంధ్యారాణి జిల్లా ప్రజలనుద్దేశించి మాట్లాడారు. విజన్ ఆంధ్ర 2047 డాక్యుమెంట్స్ తయారు చేసి రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెట్టించేందుకు సమగ్రమైన కార్యాచరణ అమలు చేస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నామన్నారు. భూ సమస్యల పరిష్కారానికి సెప్టెంబర్‌లో ప్రత్యేక రెవెన్యూ సదస్సులను నిర్వహించనున్నట్టు చెప్పారు. ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల కింద జిల్లాలో 1,43,000 మందికి రూ.59.58 కోట్లు అందిస్తున్నామన్నారు. జిల్లాలో ఆయిల్‌పామ్ పంటకు ఎక్కువ అవకాశాలు ఉన్నందున గిరిజన రైతులతో పాటు ప్రతి రైతునూ ప్రోత్సహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. ఉపాధి హామీ పథకం అనుసంధానంతో రైతులకు లబ్ధి జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో రక్తం కొరత నివారణకు మేముసైతం నినాదంతో కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి ప్రతిఒక్కరు ముందుకు రావాలన్నారు. సాలూరు, పాలకొండలలో కొత్తగా రక్త నిల్వ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. సాలూరు ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తామన్నారు. డోలీ మోతలు ఉండకూడదని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. జిల్లాలో 62,692 మందికి అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నట్టు చెప్పారు. జిల్లాలో మాతృశిశు మరణాలు లేకుండా చేస్తామన్నారు. ప్రతి ఇంటికి తాగునీరు అందించడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామన్నారు.

● గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఆర్‌వో ప్లాంట్లు అన్నీ పనిచేసేలా, సురక్షిత తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి చెప్పారు. ప్రతి పేదవానికి ఇల్లు ఉండాలన్న లక్ష్యంతో పీఎం జన్‌మాన్ పథకం కింద 2375 ఇళ్లను గిరిజనులకు మంజూరు చేశామన్నారు. జిల్లాలో 2,81,251 మంది లబ్ధిదారులకు ప్రతినెలా 5273 మెట్రిక్ టన్నుల బియ్యం, 169 మెట్రిక్ టన్నుల పంచదార, 281 మెట్రిక్ టన్నుల కందిపప్పు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేస్తున్నామన్నారు.

● పూర్ణపాడు-లాబేసు వంతెన ఏడు కోట్ల రూపాయలతో నిర్మాణానికి, సీతంపేటలోని ఎన్‌టిఆర్ అడ్వంచర్ పార్క్‌ను అభివృద్ధి చేసేందుకు రెండు కోట్ల 50 లక్షలు రూపాయలను మంజూరు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారన్నారు.

● జిల్లాలో ఏనుగుల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే ఇతర రాష్ట్రాల నుంచి కుంకి ఏనుగును తెప్పించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పాలకొండ కోటదుర్గమ్మ, సోమేశ్వరాలయం వంటి ఆధ్యాత్మిక ప్రాంతాల అభివృద్ధికీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శోభిత, డిఆర్‌వో కేశవ నాయుడు, పార్వతీపురం, పాలకొండ ఆర్‌డివోలు హేమలత, వెంకటరమణ, అదనపు ఎస్పీ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రశంసా పత్రాలు అందజేసిన మంత్రి..

గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఉత్తమ అధికారులతో పాటు వివిధ శాఖల సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందించారు. 30 మంది ఉన్నతాధికారులకు, 333 మంది వివిధ శాఖల అధికారులకు అందజేశారు.



కొమరాడ కేజీబీవీ విద్యార్థినుల ప్రదర్శన

రాష్ట్ర స్థాయి ఉత్తమ కేజీబీవీగా అవార్డు..

వీరఘట్టం: వీరఘట్టం కేజీబీవీ పాఠశాలకు రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు దక్కింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా అవార్డును గురువారం పాఠశాల ప్రిన్సిపాల్ ప్రమీల అందుకున్నారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు హర్షం వ్యక్తంచేశారు.



చంద్రబాబు చేతుల మీదుగా జ్ఞాపిక అందుకుంటున్న ప్రమీల

ఉల్లాసంగా.. ఉత్సాహంగా

పార్వతీపురం టౌన్, ఆగస్టు 15: స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో గురువారం చేపట్టిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆద్యంతం ఉత్సాహంగా.. ఉల్లాసంగా సాగాయి. వివిధ శకటాలను, స్టాల్స్‌ను మంత్రి సంధ్యారాణి కలెక్టర్ శ్యాంప్రసాద్‌తో కలిసి తిలకించారు. సమాచార పౌరసంబంధాలశాఖ, పశుసంవర్ధకశాఖ, మత్స్యశాఖ, విద్యాశాఖ, గిరిజనాభివృద్ధి, పేదరిక నిర్మూలన, గ్రామీణాభివృద్ధి, వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, ఉద్యాన, స్టేట్‌బ్యాంకు జిల్లా శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి తిలకించారు. శకటాలలో మొదటి బహుమతి విద్యాశాఖ, రెండో బహుమతి జిల్లా గ్రామీణాభివృద్ధి, మూడో బహుమతిని గ్రామీణ నీటిపారుదల శాఖ సొంతం చేసుకున్నాయి.

● పార్వతీపురం టిఆర్ఎంఎం ఉన్నత విద్యార్థినులు భరతమాతను పొగుడుతూ చేసిన శాస్త్రీయ నృత్యం, కొమరాడ కెజిబివి పాఠశాల విద్యార్థినుల నృత్యాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. భామిని కెజిబివి విద్యార్థినులు చేసినథింసా గిరిజన ఆచార, సంప్రదాయాలకు అద్దం పట్టింది. మన్యం సంస్కృతి, ఆచారాలు, కవుల విశిష్టత, చరిత్రను తెలిపేలా డివిఎంఎం ఉన్నత పాఠశాల విద్యార్థినుల నృత్యం శభాష్ అనిపించుకుంది. గరుగుబిల్లి కెజిబివి విద్యార్థినుల మేరా ఇండియా పిరమిడ్ విన్యాసాలు అబ్బురపరిచాయి. జోగింపేట కెజిబివి విద్యార్థినుల నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఆకట్టుకున్న హృతిక్..

నేను సైతం... భరతమాత సేవ కోసం పరితపిస్తున్నానంటూ మన్యం జిల్లా కేంద్రంలోని కొత్తవలస మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న ఎనిమిదేళ్ల రెడ్డి హృతిక్ ప్రసంగం ఆద్యంతం ఆకట్టుకుంది. భారతదేశ నేలమీద పుట్టిన ప్రతి ఒక్కరూ భరతమాత రుణం తీర్చుకోవాలని చెప్పాడు. అనంతరం హృతిక్‌ను మంత్రి సంధ్యారాణితో పాటు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ మాధవరెడ్డి అభినందించారు.



గరుగుబిల్లి కేజీబీవీ విద్యార్థినుల పిరమిడ్ విన్యాసాలు





బాలికల థింసా నృత్యం

సొంతింటి కల నెరవేరేనా?

- సగంలో నిలిచిన గృహ నిర్మాణాలు
- బిల్లుల కోసం ఎదురు చూపులు
- కూటమి ప్రభుత్వం పైనే ఆశలు



జొనగ గ్రామంలో అసంపూర్తిగా పీఎంఏవైజీ గృహాలు

సీతంపేట రూరల్, ఆగస్టు 15: గిరిజనుల సొంతింటి కల కలగానే మిగిలిపోతోంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకం కింద ఒక్క సీతంపేట మండలంలో 1109 గృహాలు మంజూరయ్యాయి. వీటిలో గడిచిన ఐదేళ్లలో మంజూరై అసలు నిర్మాణమే ప్రారంభం కాని గృహాలు 82 వరకు ఉన్నాయి. పునాది కోసం గోతులు తీసి వదిలేసినవి 236 కాగా పునాది స్థాయిలో 269 గృహాలు నిలిచిపోయాయి. అరకొర బిల్లులు అందుకొని రూఫ్ లెవెల్ స్థాయికి చేరిన ఇళ్లు 210 ఉండగా 92 గృహాలకు మాత్రమే శ్లాబులు పూర్తయ్యాయి. జిల్లా అంతా ఇదే పరిస్థితి నెలకొంది.

గిరిజన ప్రాంతాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సహాయంతో పిఎంఏవైజి పథకం కింద మంజూరైన గృహాలకు సంబంధించిన బిల్లులు సకాలంలో అందకపోవడం మూలంగా గిరిజన లబ్ధిదారుల సొంతింటి కళ నెరవేరకుండా పోయింది. విడతల వారీగా హౌసింగ్ లబ్ధిదారులకు బిల్లులు చెల్లిస్తామని అప్పటి వైసీపీ ప్రభుత్వం చెప్పడంతో గిరిజనులు గంపెడు ఆశతో గృహ నిర్మాణ పనులు ప్రారంభించారు. ప్రారంభ దశలోనే ఇబ్బందులు తలెత్తడంతో కొందరు గోతులు తీసి వదిలేసారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.1.80 లక్షలు కేటాయించింది. దీంట్లో కేంద్ర ప్రభుత్వం వాటా 60 శాతం కాగా, అప్పటి రాష్ట్ర ప్రభుత్వం వాటా కింద 40 శాతం నిధులు కేటాయించాల్సి ఉంది. ఈ నిధులను వైసీపీ ప్రభుత్వం చెల్లించని కారణంగా ఇళ్ల నిర్మాణాలు పూర్తికాకుండా సగంలోనే నిలిచిపోయాయి. వారంతా కూటమి ప్రభుత్వ సహకారం కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు.

గృహ నిర్మాణాలకు చెల్లింపులు ఇలా..

గృహ నిర్మాణాల ప్రారంభ దశలో పునాదులు తవ్వేందుకు రూ.5 వేలు, పునాది పూర్తయితే రూ.35 వేలు, బెల్ట్ శ్లాబు, గోడలకు రూ.35 వేలు, శ్లాబు లెవెల్ ఎత్తు గోడల నిర్మాణం అయితే మరో రూ.35 వేలు, ప్లాస్టింగ్‌లకు రూ.20 వేలు, బాత్ రూం నిర్మాణాలకు రూ.12 వేలతో పాటు జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులు రూ.18 వేలు అందిస్తామని అప్పటివైసీపీ ప్రభుత్వం నమ్మబలికింది. హామీ ఇచ్చిన మేరకు వివిధ దశల్లో బిల్లులు చెల్లిస్తారని నమ్మి పేద గిరిజనులు గృహ నిర్మాణాలను ప్రారంభించారు. విడతల వారీగా 70 బస్తాల సిమెంట్ పంపిణీ చేసి చేతులు దులుపుకుంది.

పిఎం జన్మన్ పథకానిదీ ఇదే పరిస్థితి..

గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసీల కోసం గత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ఏడాది జనవరి నెలలో పిఎం జన్మన్ పథకాన్ని ప్రవేశపెట్టాయి. ఈ పథకం కింద సీతంపేట మండలంలో 1733 మంది గిరిజన లబ్ధిదారులను ఎంపిక చేశారు. వీరిలో 58 మంది లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం కోసం అడ్వాన్స్ పేమెంట్ కింద రూ.70 వేలు అందజేశారు. ఈ పథకం కింద ఒక్కో ఇంటి కింద రూ.2.39 లక్షలుగా ప్రభుత్వం యూనిట్ ధరను నిర్ణయించింది.గత ప్రభుత్వం ఇంటి నిర్మాణాల కోసం లబ్ధిదారులకు అడ్వాన్స్ రూపంలో నగదు చెల్లించడంతో 52 మంది లబ్ధిదారులు పునాదులు వేసి లింటల్ లెవెల్ వరకు ఇంటి పనిని పూర్తి చేసారు. ఇంతలో ఎన్నికల కోడ్ రావడంతో బిల్లుల చెల్లింపులు నిలిచిపోయాయి. దీంతో ఈ పథకం కింద మంజూరైన ఇంటి నిర్మాణాలు కూడా సగంలో నిలిచిపోయి మొండి గోడలతో దర్శనమిస్తున్నాయి.

ప్రభుత్వం ఆదుకోవాలి..



తన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకునేందుకు కూటమి ప్రభుత్వం ఆదుకోవాలి. గత ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లిస్తామంటేనే ఇంటి నిర్మాణం ప్రారంభించాను. తీరా పనులు ప్రారంభించిన తరువాత రూ.80 వేలు మాత్రమే బిల్లు చెల్లించారు. మిగిలి న పనులకు సంబంధించి ఇంత వరకు బిల్లు చెల్లించలేదు.

-సవర బాపయ్య, తలైబుగూడ గ్రామం

బిల్లులు చెల్లించాల్సి ఉంది..

సీతంపేట మండలంలో పిఎంఏవైజీ, పిఎం జన్మన్ పథకాల కింద మంజూరైన గృహాలకు సంబంధించి బిల్లులు పూర్తి స్థాయిలో లబ్ధిదారులకు చెల్లించలేదు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నికలకు ఆరు నెలల ముందు నుండి బిల్లుల చెల్లింపులు ఆగాయి. అంతలో ఎన్నికల కోడ్ వచ్చింది.


-సి.వెంకటేష్, ఏఈ, హౌసింగ్ విభాగం

కొత్త పింఛన్లు ఎప్పుడో..?

- వైసీపీ ప్రభుత్వ హయాంలో లబ్ధిదారులకు మొండి చేయి
- ఆరు నెలలకు ఒకసారే అవకాశం
- అర్హతుండీ దక్కని వారెందరో
- కూటమి ప్రభుత్వం రాకతో కొత్త ఆశలు

(కొమరాడ)

అర్హతుండి కూడా వైసీపీ హయాంలో పింఛన్‌కు నోచుకోని వారెందరో కూటమి ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారు. కొత్త ప్రభుత్వం కొలువుదీరిన నాటి నుంచి కళ్లలో ఒత్తులు వేసుకుని నిరీక్షిస్తున్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పింఛన్ల కోసం లబ్ధిదారులు ఎప్పటికప్పుడు దరఖాస్తు చేసుకొని నమోదు చేయించుకునే అవకాశం ఉండేది. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఇదో పెద్ద ప్రహసనంలా మారింది. ఆరు నెలలకు ఒకసారి మాత్రమే నమోదుకు అవకాశం దక్కేది. ఈ క్రమంలో వైసీపీ పోయి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తమకు పింఛన్ పొందే అవకాశం ఎప్పుడు దక్కుతుందానని అర్హులు ఆశగా ఎదురు చూస్తున్నారు. దీనికి తోడు పింఛన్ మొత్తాన్ని కూటమి ప్రభుత్వం వచ్చి రావడంతోనే రూ.3 వేలు నుంచి రూ.4వేలకు పెంచింది. వైసీపీ హయాంలో నిబంధనల వడపోతతో అనర్హత బారినపడి పింఛన్లు కోల్పోయిన వేలాదిమంది అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. దాదాపు పార్వతీపురం మన్యం జిల్లాలో 10 వేల మందికి పైగానే ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో 1,43,398 మంది లబ్ధిదారులు వివిధ రకాల పింఛన్లు పొందుతున్నారు.



● 2014-19 సంవత్సరాల మధ్య తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పింఛన్లు నమోదు ప్రక్రియ నిరంతరంగా సాగింది. లబ్ధిదారులు వారంలో ఏ రోజైనా పింఛన్ కోసం దరఖాస్తు చేసుకునే వీలు ఉండేది. వాటిని ఏ వారానికి ఆ వారం పరిశీలించి నెలాఖరుకు జాబితాను సిద్ధం చేసేవారు. ఫలితంగా అర్హులైన లబ్ధిదారులకు ఆ మరుసటి నెల నుంచే పింఛన్ పొందే అవకాశం ఉండేది. వైసీపీ ప్రభుత్వం ఈ విధానానికి స్వస్తి చెప్పింది. ఆరు నెలలకు ఒకసారి మాత్రమే లబ్ధిదారుల జాబితా రూపొందించే విధంగా మార్పులు తెచ్చింది. ఏటా జూన్, డిసెంబరు నెలల్లో కొత్త జాబితా రూపొందిస్తామని చెప్పింది. అయితే గడిచిన ఐదేళ్లలో ఒక్కసారి కూడా ఆ ప్రక్రియ ప్రకారం జాబితాలను రూపొందించిన దాఖలాలు లేవు. తొలగింపులను మాత్రం నిరంతర ప్రక్రియగా చేసుకుందని పలువురు విమర్శిస్తున్నారు. విద్యుత్ బిల్లులు, ఇన్‌కంట్యాక్స్, నాలుగు చక్రాల వాహనం, ఇళ్ల స్థలం, పొలం ఎక్కువగా ఉందని వంటి కారణాల పేరిట వేలాది మందిని పింఛన్ పథకానికి అనర్హులను చేసి తొలగించారు. పొరపాటున పింఛన్ తిరస్కరణకు గురైతే మరో ఆరు నెలలు ఆగాల్సి వచ్చేది. ఇలా అర్హులైన లబ్ధిదారులు వేలాదిమంది ఏళ్ల తరబడి పింఛన్ కోల్పోయిన పరిస్థితి ఉంది. ఇటువంటి వారంతా కొత్త పింఛన్లపై కూటమి ప్రభుత్వ ప్రకటన కోసం ఎదురు చూస్తున్నారు.

ఐటీడీఏ ఇన్‌చార్జి పీవోగా రమణ



సీతంపేట రూరల్: సీతంపేట ఐటీడీఏ ఇన్‌చార్జి పీవోగా పాలకొండ ఆర్‌డీవో వీవీ రమణకు బాధ్యతలను అప్పగించారు. ఈ మేరకు గురువారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశా రు. సీతంపేట ఐటిడిఏ పీవో రాహుల్‌కుమార్‌రెడ్డిని పశ్చిమగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బదిలీ చేయడంతో ఆయన గురువారం రిలీవ్ అయ్యారు.

ఎన్‌సీఈఆర్‌టీ 'ప్రయాస్' పోటీ

న్యూఢిల్లీలోని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్&ట్రెయినింగ్(ఎన్‌సీఈఆర్‌టీ) ఆధ్వర్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్ సైన్స్ అండ్ మేథమెటిక్స్(డీఈఎస్ఎం)- 'ప్రమోషన్ ఆఫ్ రీసెర్చ్ ఆటిట్యూడ్ ఇన్ యంగ్ అండ్ యాస్పిరింగ్ స్టూడెంట్స్(ప్రయాస్) 2024 స్కీమ్' గైడ్‌లైన్స్ విడుదల చేసింది. విద్యార్థులకు సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, ఆర్ట్స్, మేథమెటిక్స్ విభాగాల్లో ఆసక్తిని కలిగించి పరిశోధనల దిశగా ప్రోత్సాహాన్ని అందించేందుకు ఈ ప్రోగ్రామ్‌ని ఉద్దేశించారు. ఇందులో భాగంగా విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానాన్ని పరీక్షించి వారి సృజనాత్మకతను పెంపొందించేలా పోటీలు నిర్వహిస్తున్నారు. విద్యార్థులు తమ ప్రాంతాల్లోని ప్రధాన సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి శాస్త్రీయంగా పరిశోధనలు చేయాలి. ఇందుకు తమ పాఠశాల ఉపాధ్యాయుల సలహాలు, సూచనలు తీసుకోవచ్చు.

తమ పరిశోధనల వివరాలతో ప్రాజెక్ట్ ప్రపోజల్‌ను సంస్థ ఈ మెయిల్‌కు పంపాలి. ప్రాజెక్ట్ వర్క్ వ్యవధి ఏడాది. అవసరం మేరకు మరో ఆర్నెల్లు పొడిగించే వీలుంది. నిబంధనల ప్రకారం పూర్తిచేసిన ప్రాజెక్ట్ పరిశోధన పత్రాలను ఎన్‌సీఈఆర్‌టీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తారు.

అర్హత: తొమ్మిది నుంచి పదకొండో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు అర్హులు. దరఖాస్తు నాటికి విద్యార్థుల వయసు 14 నుంచి 18 ఏళ్ల మధ్య ఉండాలి. ఒకరు లేదా ఇద్దరు విద్యార్థుల గ్రూప్ తమ టీచర్, హెచ్ఈఐ సహకారంతో రీసెర్చ్ చేయవచ్చు. తొమ్మిది నుంచి పన్నెండోతరగతి వరకు సైన్స్/ఫిజిక్స్/కెమిస్ట్రీ/మేథమెటిక్స్ బోధించే పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ (పీజీటీ) గైడ్‌గా వ్యవహరించవచ్చు. ఒక పాఠశాల నుంచి ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి.

- **దరఖాస్తు సబ్మిషన్‌కు చివరి తేదీ:** ఆగస్టు 25



- **దరఖాస్తుల స్ర్కీనింగ్:** ఆగస్టు 31
- **ప్రాజెక్ట్ ప్రపోజల్ సెలెక్షన్‌కు చివరి తేదీ:** సెప్టెంబరు 5
- **జ్యూరీ ఎంపిక చేసిన ప్రాజెక్ట్‌ల సమాచారం:** సెప్టెంబరు 10న
- **ప్రాజెక్ట్ రీసెర్చ్ వర్క్ ప్రారంభం:** సెప్టెంబరు 15 నుంచి
- **ప్రాజెక్ట్ వర్క్ పూర్తి చేసేందుకు చివరి తేదీ:** 2025 సెప్టెంబరు 14
- **ప్రాజెక్ట్ రిపోర్ట్ సబ్మిషన్:** 2025 సెప్టెంబరు 20
- **ఈ మెయిల్ ఐడీ:** prayaasncert@gmail.com
- **వెబ్‌సైట్:** ncert.nic.in

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/W6jLfS4తో చదవండి.

దిక్సూచి DIKSUCHI

SCHOLARSHIP ALERT

Corteva Agriscience

Description: An initiative of Corteva Agriscience India Pvt. Ltd., this program aims to provide financial assistance to meritorious students pursuing postgraduate, doctoral or undergraduate courses in the area of agriculture, as well as students in Classes 11 and 12 with STEM subjects.

Eligibility: Female students in postgraduate (MBA/ M.Sc./ M.Tech.), doctoral, or undergraduate courses, as well as for those in Classes 11 and 12 with STEM subjects (government/private schools).

- The applicant's annual family income must be 6,00,000 or less. Students from across India can apply. Children of employees of Corteva & Buddy4Study are not eligible.

Prizes & Rewards:

- For PG students: INR 50,000
- For UG students: INR 25,000
- For school students: INR 10,000

Last Date to Apply: 13-09-2024
Short Url: www.b4s.in/aj/CASP4

Infosys Foundation

Description: An initiative by Infosys Foundation to support female students in India who aspire to pursue undergraduate degrees in STEM (Science, Technology, Engineering, Mathematics) subjects.

Eligibility: Female students who are citizens of India and enrolled in the first year of their 4-year undergraduate course in the fields of engineering, medicine (MBBS), and other related STEM subjects at institutes of repute (NIRF accredited) are eligible.

Applicants must have obtained admission into the identified colleges and must have completed their Class 12. The annual family income of the applicants from all sources must be less than or equal to 8 lakh. Candidates must not have availed other scholarships for the same expenses

Prizes & Rewards: The selected candidates will receive a scholarship of up to 1 lakh per annum, covering tuition, living expenses, and study materials, for the duration of the course against paid receipts.

Last Date to Apply: 15-09-2024
Application mode: Online applications only
Short Url: www.b4s.in/aj/ISTS2

KSB Scholarship

Description: KSB Ltd through Care Charitable Trust invites applications from female students in their first year of a diploma in engineering or any polytechnic course to provide them with financial support for their studies.

Eligibility: Girls studying in the first year of a diploma in engineering or any polytechnic course. Students studying or having domiciles in and around Pune, Nashik, Ahmednagar, Satara, and Coimbatore. Students who have scored more than 60% marks in their previous classes are eligible to apply. Students' family income from all sources should be less than INR 8 lakh per annum. Children of employees of KSB Care Charitable Trust and Buddy4Study are not eligible.

Prizes & Rewards: Scholarship of INR 25,000 and mentorship support

Last Date to Apply: 16-09-2024
Short Url: www.b4s.in/aj/KSBMP1

buddy4study.com

నవ్య | చిత్రజ్యోతి

ఐపీఎస్ ఆఫీసర్‌గా...

విష్వక్ సేన్ కథానాయకుడిగా శ్రీధర్ గంటా దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతోంది. 'వీ.ఎస్ 13' వర్కింగ్ టైటిల్. గురువారం చిత్రీకరణ ప్రారంభించారు. కన్నడ నటి సంపద హీరోయిన్. ఈ సినిమాను సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. సెప్టెంబరు నుంచి రెగ్యులర్ షూటింగ్ జరగనుంది. గ్రామీణ నేపథ్యంలో విభిన్న



పొలిటికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో విష్వక్ నిజాయితీ గల ఐ.పీ.ఎస్ ఆఫీసర్ పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రానికి డీఓపీ: కిశోర్‌కుమార్, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్.



ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్‌లో గౌరవ అతిథిగా పాల్గొనేందుకు ఆహ్వానం అందిన నేపథ్యంలో రామ్‌చరణ్ తన కుటుంబంతో గురువారం మెల్‌బోర్న్ చేరుకున్నారు. పది రోజుల పాటు సాగే ఈ చలనచిత్రోత్సవంలో ఇండియన్ ఆర్ట్స్ అండ్ కల్చర్ అంబాసిడర్ పురస్కారాన్ని రామ్‌చరణ్ అందుకోనున్నారు.

కంటతడి పెట్టించిన కవిత

విలక్షణ నటుడు, గాయకుడిగా సుపరిచితుడైన ఆయుష్మాన్ ఖురానా పశ్చిమ బెంగాల్‌ను కుదిపేస్తున్న ట్రైనీ వైద్యురాలి హత్య ఘటనపై తన కలం ఝుళిపించారు. బాధితురాలి ఆవేదనకు అక్షరరూపం ఇచ్చిన ఆయన ఆ కవితను చదువుతున్న వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేయగా వైరల్ అయింది. అది విన్న మనసున్న ప్రతి మనిషి కళ్లు ఆర్తితో చెమర్చుతున్నాయి. 'నేనే అబ్బాయిని అయి ఉంటే గది తలుపు వేయకుండా నిద్రపోవచ్చు కదా' అంటూ మొదలైన కవిత మగవాడిగా ఉండడంలోని స్వేచ్ఛను, ఆడపిల్లలపై ఉన్న పరిమితులను వర్ణిస్తూ సాగింది. తన ఆవేదనను



ఆయుష్మాన్ ఆవిష్కరించిన తీరుతో ఆ కవిత విన్న ప్రతి ఒక్కరూ ఆ వైద్యురాలి ఆవేదనను అనుభూతి చెందుతున్నారు. 'నిర్భయ హత్య ఘటన జరిగి 12 ఏళ్లు... అయినా మనలో మార్పు రాలేదు. ఇప్పుడు మళ్లీ అదే తరహా ఘటన' అని నటి కరీనా కపూర్ ఆవేదన వ్యక్తం చేశారు. అలియాభట్, ప్రీతిజింతా సహా పలువురు బాలీవుడ్ నటీనటులు ఈ ఘటనను ఖండించారు.

భావోద్వేగాల సమ్మేళనం




బండి సరోజ్‌కుమార్ కథానాయకుడిగా స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించిన చిత్రం 'పరాక్రమం'. ఈ నెల 22న సినిమా విడుదలవుతోన్న సందర్భంగా చిత్రబృందం ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సందీప్ కిషన్ మాట్లాడుతూ "సరోజ్ కుమార్ నిజాయితీ గల దర్శకుడు. ఈ సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అని అన్నారు. "ప్రతీ కామన్ మ్యాన్‌కు కనెక్టయ్యే చిత్రమిది. ఈ సినిమా ఎన్నో భావోద్వేగాల సమ్మేళనం" అని దర్శకుడు బండి సరోజ్‌కుమార్ అన్నారు.



సమంత సమాధానం?

సమంత ఏం చేసినా సంచలనమే. తాజాగా ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన సెల్ఫీ చర్చనీయాంశమైంది. ఇది నాగచైతన్య నిశ్చితార్థం తర్వాత ఆమె పోస్ట్ చేసిన తొలి ఫొటో కావడమే అందుకు కారణం. ఇందులో సమంత స్టైలిష్‌గా కనిపించారు. ఈ స్టిల్‌లో సమంత ఎడమ కణతపై మధ్యవేలును ఉంచారు. దర్శకుడు రాజ్ నిడమోరుతో డేటింగ్‌లో ఉన్నారంటూ తనపై వస్తున్న పుకార్లను పట్టించుకోబోనని శామ్ చెప్పకనే చెప్పారని కొందరు నెటిజన్లు అంటున్నారు. 'ది మ్యూజియం ఆఫ్ పీస్ అండ్ క్వైట్' అని రాసున్న టీషర్ట్‌ను సమంత ధరించారు. దీంతో ఈ కొటేషన్ ద్వారా కొందరికి సమంత సరైన సమాధానం చెప్పారని మరో అభిమాని వ్యాఖ్యానించారు.





దసరా బరిలో పొట్టేల్

యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల జంటగా నటించిన చిత్రం 'పొట్టేల్'. సాహిత్ ఎం. దర్శకత్వంలో నిశాంక్‌రెడ్డి, సురేశ్ కుమార్ సడిగె నిర్మించారు. గురువారం చిత్రబృందం విడుదల తేదీని ప్రకటించింది. దసరా సందర్భంగా ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు తెలుపుతూ పోస్టర్‌ను విడుదల చేశారు.

అక్టోబర్‌లో హారర్ థ్రిల్లర్



వెంకటసాయి గుండ ప్రధాన పాత్రలో నటించిన హాలీవుడ్ చిత్రం 'ద డిజర్వింగ్'. ఈ సైకలాజికల్ హారర్ థ్రిల్లర్‌ను కోకా సింగ్ అరోర దర్శకత్వంలో వెంకటసాయి గుండ, తిరుమలేశ్ గుండ్రాత్, విస్మయ్‌కుమార్ కొత్తపల్లి నిర్మించారు. సమాజంలో జరిగే పలు అంశాలను ఆధారం చేసుకుని విభిన్నంగా తెరకెక్కింది. తాజాగా చిత్రబృందం ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించారు. 'ద డిజర్వింగ్'ను అక్టోబరు 1న విడుదల చేస్తున్నట్లు తెలిపారు.



బాలల చిత్రం అభినవ్

భీమగాని సుధాకర్ గౌడ్ స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న బాలల చిత్రం 'అభినవ్'. సమ్మెట గాంధీ, సత్య ఎర్ర కీలక పాత్రలు పోషిస్తున్నారు. గురువారం ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ "బాలకార్మిక వ్యవస్థను, గంజాయి మాఫియాను నిర్మూలించడమే ఈ సినిమా ప్రధాన కథాంశం. ఇది అందరి ఆదరణ పొందుతుందనే నమ్మకం ఉంది. ప్రేక్షకులను కట్టిపడేసే భావోద్వేగాలు ఈ సినిమాలో ఉన్నాయి. సామాజిక చైతన్యమే ఈ సినిమా ధ్యేయం" అని అన్నారు.

వినాయక చవితికి విడుదల



రాజ్‌తరుణ్, మనీషా కంద్కూర్ జంటగా నటిస్తున్న చిత్రం 'భలే ఉన్నాడే'. ఈ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌ను జె.శివసాయి వర్ధన్ దర్శకత్వంలో ఎన్.వి.కిరణ్‌కుమార్ నిర్మిస్తున్నారు. డైరెక్టర్ మారుతి సమర్పిస్తున్నారు. తాజాగా, మేకర్స్ ఈ సినిమా డేట్‌ను ప్రకటించారు. వినాయక చవితి సందర్భంగా ఈ చిత్రాన్ని సెప్టెంబరు 7న విడుదల చేస్తున్నట్లు యూనిట్ ప్రకటించింది.

జీరోలో హీరోగా



నటుడు శివాజీ రాజా తనయుడు విజయ్‌రాజా హీరోగా పరిచయమవుతున్న చిత్రం 'జీరో'. ఈ స్పోర్ట్స్ డ్రామాను లక్ష్మీనారాయణ దర్శకత్వంలో ఆర్.లక్ష్మణరావు, ఆర్.శ్రీను నిర్మిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా గ్లింప్స్‌ను లాంచ్ చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన తనికెళ్ల భరణి మాట్లాడుతూ "మంచి కంటెంట్ ఉన్న సినిమా ఇది. తప్పక విజయం సాధిస్తుంది" అని చెప్పారు. "అన్ని వర్గాల ప్రేక్షకులకి ఈ సినిమా నచ్చుతుంది" అని దర్శకుడు లక్ష్మీనారాయణ అన్నారు. "ఈ సినిమాలో అందరికీ కనెక్ట్ అయ్యే ఆసక్తికర అంశం ఉంది" అని నిర్మాత ఆర్.లక్ష్మణరావు తెలిపారు.





పంద్రాగస్టు పండగ

● ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు, స్టాళ్లు, శకటాలు


చరకా యంత్రం వద్ద మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ


ఐరన్ వ్యర్థాలతో పక్షి


విద్యార్థులకు జ్ఞాపిక అందజేస్తున్న మంత్రి, కలెక్టర్





జెండా వందనానికి హాజరైన అధికారులు


యుద్ధ కళను ప్రదర్శిస్తున్న విద్యార్థినులు


పాఠశాల విద్యార్థుల విన్యాసం


కళాకారుల వేషధారణలో విద్యార్థినులు


వెయిట్‌లిఫ్టింగ్ క్రీడాకారుల శకటం


డ్వాక్రా సంఘాలకు చెక్ అందజేస్తున్న మంత్రి, కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే

కలెక్టరేట్, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా విజయనగరం పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో గురువారం నిర్వహించిన సంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు దేశభక్తిని చాటుతూ నృత్య విన్యాసాలు ప్రదర్శించారు. జామి కస్తూర్బా పాఠశాల విద్యార్థులు 'జయహో జన్మభూమి' అంటూ దేశభక్తి గీతాన్ని ఆలపిస్తూ నృత్యం చేశారు. నెల్లిమర్ల ఎంజేపీ విద్యార్థులు, విజయనగరంలోని ఫోర్టుసిటీ స్కూల్ విద్యార్థులు ఆహూతులను అలరించారు. చీపురుపల్లి, రాజాం, బాలభవన్ విద్యార్థులు వందేమాతరం రీమిక్స్ గేయానికి నృత్యం చేశారు. అంతకుముందు పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డాగ్ షో మరింత ఆకట్టుకుంది. సాంస్కృతిక ప్రదర్శనలను మంత్రి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, ఎమ్మెల్సీలు రఘువర్మ, సురేష్‌బాబు, కలెక్టర్ అంబేడ్కర్, జేసీ సేతుమాధవన్, ఎస్పీ వకుల్ జిందాల్ తదితరులు తిలకించారు.

ఉత్తమ పాఠశాలకు అవార్డు

పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో చక్కటి ప్రతిభ చూపిన విద్యార్థినులకు, పాఠశాలలకు జిల్లా యంత్రాంగానికి ప్రశంసాపత్రాలను అందించారు. ఫోర్టుసిటీ స్కూల్‌కి ప్రథమ బహుమతి రాగా పీఎస్సార్ స్కూల్‌కి రెండో బహుమతి లభించింది. చీపురుపల్లి, రాజాం బాలభవన్ విద్యార్థినులు మూడో బహుమతి దక్కించుకున్నారు.

శాఖల ప్రగతిని ప్రదర్శించిన స్టాల్స్

విజయనగరం టౌన్, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పోలీసు పరేడ్ మైదానంలో వివిధ ప్రభుత్వ శాఖలు తమ ప్రగతిని చాటుతూ ప్రదర్శించిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ- వెలుగు, పౌరసరఫరాలు, నైపుణ్యాభివృద్ధి, ఏపీఈపీడీసీఎల్, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా), వైద్య ఆరోగ్యశాఖ, ప్రకృతి వ్యవసాయం, చేనేత, జౌళీ శాఖ తదితర స్టాల్స్‌ను మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కలెక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ సందర్శించారు. డీఆర్‌డీఏ వెలుగు ద్వారా పీఎంఈజీపీ, బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి తదితర పథకాల నుంచి 38, 534 మందికి రూ 277.97 కోట్లతో రోటావేటర్, ఆటో, ట్రేజర్ తదితర ఉపకరణాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ ద్వారా ఆరుగురు దివ్యాంగులకు రూ 2.55 లక్షలు విలువైన ల్యాప్‌టాప్, టచ్‌ఫోన్లను అందజేశారు.

సెల్ఫీపాయింట్

ప్రధానమంత్రి సూర్య ఘర్ ఆవాస్ యోజన కింద ఏపీఈపీడీసీఎల్ ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద మంత్రి శ్రీనివాస్, కలెక్టర్, ఇతర ప్రముఖులు సెల్ఫీలు దిగారు. మెప్మా ద్వారా 586 సంఘాల్లో ఉన్న 5,860 మంది సభ్యులకు రూ.53.04 కోట్ల బ్యాంకు లింకేజీ పంపిణీ చేశారు. చేనేత జౌళీశాఖ ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు వస్త్రాలను కొనుగోలు చేశారు.

ప్రత్యేక ఆకర్షణగా శకటాలు

ప్రభుత్వ కార్యక్రమాల ప్రగతిని వివరిస్తూ వివిధ శాఖలు రూపొందించిన శకటాల ప్రదర్శన సందర్శకులను ఆకట్టుకుంది. వ్యవసాయ, ఉద్యానవన, పట్టుశాఖలు, డీఆర్‌డీఏ-వెలుగు, విద్యాశాఖ, వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ, శిశు సంక్షేమం తదితర ప్రభుత్వ శాఖలు భిన్నంగా ప్రదర్శనలు ఇచ్చాయి. నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ల అవశ్యకతను తెలియజేస్తూ రూపొందించిన శకటం అందరినీ ఆలోచింపజేసింది. దీంతో నగరపాలక సంస్థ శకటానికి మొదటి బహుమతి ప్రకటించారు.



సూర్య ఘర్ ఆవాస్ యోజన పథకం సెల్ఫీ పాయింట్ వద్ద మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే

హైస్కూల్‌కు సామగ్రి వితరణ

రేగిడి: సంకిలి హైస్కూల్‌లో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు గ్రామానికి చెందిన వారడ హరికృష్ణ సాయం అందించారు. దాదాపు రూ. 30వేల విలువచేసే వంట గ్యాస్ స్టవ్‌తో పాటు, 169 మంది విద్యార్థులకు భోజనం పేట్లు, గ్లాసలను సమకూర్చారు. వీటిని గురువారం హెచ్‌ఎం ఎం.రామినాయుడు, ఎస్‌ఎంసీ ఛైర్మన్ గొలి వి సుధీర్‌కుమార్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బి.పట్టాభి, మొయిలి జగన్ తదితరులు పాల్గొన్నారు.

జడ్పీలో స్వాతంత్ర్య వేడుకలు

కలెక్టరేట్: జిల్లా పరిషత్ కార్యాలయంలో గురువారం స్వాతంత్ర్య దిన వేడుకులు నిర్వహించారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో జడ్పీ అధికారులు, వివిధ మండలాలకు చెందిన జడ్పీటీసీలు పాల్గొన్నారు.

క్రీడాకారులకు దుస్తుల వితరణ

బొబ్బిలి: మూడు రోజుల పాటు ఈ నెల 17 నుంచి శ్రీకాకుళంలో జరగనున్న రాష్ట్రస్థాయి సాఫ్‌ట్‌బాల్ పోటీలకు వెళ్తున్న క్రీడాకారులకు ఎమ్మెల్యే బేబీనాయన యూనిఫామ్ దుస్తులను వితరణగా అందజేశారు. ఈ క్రీడాకారులను ఫిజికల్ డైరెక్టర్లు సత్యనారాయణ, వెంకటనాయుడు, కిశోర్, నగిరేశు, అప్పలనాయుడు గురువారం బొబ్బిలి కోటకు తీసుకొచ్చి ఎమ్మెల్యేకు పరిచయం చేశారు. వీరికి బేబీనాయన యూనిఫామ్ అందజేశారు. ● స్థానిక రాజాకళాశాల మైదానంలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వాలీబాల్ పోటీలను డీఎస్పీ శ్రీనివాసరావు ప్రారంభించారు.

సొంత నిధులతో కల్వర్టుల నిర్మాణం

పూసపాటిరేగ: కొవ్వాడ అగ్రహారం సర్పంచ్ కోట్ల రఘు సుమారు రూ.12లక్షల సొంత నిధులతో 7 కల్వర్టులు, 500 మీటర్ల రహదారి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. కోమటి చెరువుకు వెళ్లే రహదారి కల్వర్టు, చోడమ్మ అగ్రహారం వెళ్లే రహదారిలో 4 కల్వర్టులు నిర్మించనున్నారు. శిమ్మలవారి కళ్లాలకు, శివాలయానికి వెళ్లే దారిలో కల్వర్టులు, శ్మశాన వాటిక మార్గంలో 2 రహదారుల స్లాబు కల్వర్టులు, శివాలయానికి 500 మీటర్ల రహదారిని సొంత నిధులతో నిర్మిస్తున్నట్లు తెలిపారు.

అక్కడ జెండా ఎగురలేదు

● స్వాతంత్ర్య వేడుకలను విస్మరించిన ఎస్టీవో

రాజాం రూరల్: దేశవ్యాప్తంగా గురువారం స్వాతంత్ర్య సంబరాలు అంబరాన్నంటితే.. రాజాంలోని ఓ ప్రభుత్వ కార్యాలయంలో మువ్వన్నెల జెండా ఆవిష్కరణకు నోచుకోలేదు. కార్యాలయం తలుపులు కూడా తెరుచుకోలేదు. రాజాం సబ్ ట్రెజరీ కార్యాలయంలో గురువారం త్రివర్ణ పతాకం ఎగురలేదు. ఎందుకిలా.. అని ఉప ఖజానా అధికారి జోగారావుతో ఫోన్లో ప్రస్తావిస్తే.. మేం ఎప్పుడూ చేయం.. తహసీల్దార్ కార్యాలయానికి వెళ్తామని బదులిచ్చారు. ఇదే విషయాన్ని తహసీల్దార్ కృష్ణంరాజు వద్ద ప్రస్తావిస్తే.. ఈ రోజు కార్యక్రమానికి వాళ్లెవరూ హాజరు కాలేదని ధ్రువీకరించారు. దీనిపై ఎస్టీఓ జోగారావుతో మాట్లాడితే.. కార్యాలయంలో అయిదుగురు సిబ్బంది ఉండగా.. ముగ్గురు సెలవులో ఉన్నారని.. ఇద్దరం కలెక్టరేట్‌లో జరిగే కార్యక్రమానికి హాజరయ్యామని జవాబిచ్చారు.

వర్గీకరణపై తీర్పు సరికాదు

● నిరసన వ్యక్తం చేసిన దళిత సంఘాలు



భారీ ర్యాలీ నిర్వహిస్తున్న దళితులు

వేపాడ: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును తక్షణమే రద్దు చేయాలని కోరతూ మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ దళిత కూలీ రైతు సంఘం, మాల మహానాడు, పలు దళిత సంఘాల ఆధ్వర్యంలో గురువారం బ్లాక్ డే నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని 29 గ్రామ పంచాయతీలకు చెందిన వందలాది మంది దళితులు పాల్గొని తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ దళిత కూలీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది గాలి ఈశ్వరరావు, మండల మాల మహానాడు దేబారికి కిరణ్ నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో వందలాది మంది దళితలు పాల్గొని నల్ల జెండాలు ధరించి రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును తప్పుపడుతూ ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. ముందుగా డప్పు వాయిద్యాలతో వేపాడ అంబేడ్కర్ విగ్రహం వద్దకు చేరుకున్న దళితలు నల్ల జెండాలు ధరించి వేపాడ-వల్లంపూడి జంట గ్రామాల్లో భారీ ర్యాలీ నిర్వహిస్తూ తహసీల్దార్ కార్యలయానికి చేరుకున్నారు. తహసీల్దార్ సన్యాసినాయుడికి వినతపత్రం అందజేశారు. కార్యక్రమంలో దళిత కూలీ రైతు సంఘం, మండల మాల మహానాడు, పలు దళిత సంఘాల నాయకులు, కార్యకర్తలు, దళిత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తోటివారికి సాయం చేయండి

కొత్తవలస: ప్రతి ఒక్కరూ తమ పరిధిలో తోటివారికి సాయం అందించాలని కొత్తవలస జూనియర్ సివిల్ జడ్జి డాక్టర్ సముద్రాల విజయ్ చందర్ అన్నారు. గురువారం తుమ్మికాపల్లి పంచాయతీ వినాయకనగర్‌లోని ఫర్‌ది పీపుల్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 42 మంది ఒంటరిగా నివాసం ఉంటున్న వృద్ధులకు ఆయన చేతులు మీదుగా నిత్యావసరాలను అందచేశారు. ట్రస్టు ఛైర్మన్ విశ్వనాథ హరికుమార్, తహసీల్దార్ నీలకంఠరావు కొత్తవలస న్యాయవాద సంఘం ప్రతినిదులు డీవీఎల్ దేవి, డీ.శ్రీనివాస్ పాల్గొన్నారు.

'గొర్రుపోటును అవమానించడం దారుణం'

వేపాడ: నియోజకవర్గంలో తాటిపూడి సమీపంలో గల తాటిపూడి రిజర్వాయర్‌కు ఉన్న గొర్రుపోటు బుచ్చిఅప్పారావు పేరును కూటమి ప్రభుత్వం మార్చడం ఆయనను అవమానించడమేనని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మెన్ వేచలపు వెంకట చినరామునాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రం వేపాడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జెడ్పీ ఛైర్మెన్ మజ్జి చిన్నశ్రీను తాటిపూడి జలాశయానికి గొర్రుపోటు బుచ్చి అప్పారావు పేరును పెట్టాల్సిందిగా కోరిన వెంటనే అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సానుకూలంగా స్పందించి గొర్రుపోటు పేరును పెట్టారన్నారు. కానీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ప్రభుత్వం ఆయన పేరును మార్పు చేయడం తీవ్ర అన్యాయమన్నారు.

ప్రభుత్వ భూమిలో బోర్డు ఏర్పాటు



రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు


రామభద్రపురం: మండల కేంద్రంలో ప్రభుత్వ భూముల ఆక్రమణపై బుధవారం వెలువరించిన వార్తకు తహసీల్దార్ ఆకుల సులోచనారాణి వెంటనే స్పందించారు. ఈ మేరకు ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. దీనిపై జనసేన నాయకులు గిరిడ అప్పలస్వామి, మహంతి ధనంజయరావు జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్‌కు వినతిపత్రం ఇవ్వడంతో రెవెన్యూ అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు.

హాస్టల్ విద్యార్థులతో మంత్రి భోజనం


విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న మంత్రి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి

గంట్యాడ: మండల కేంద్రమైన బీసీ కాలనీ వసతి గృహంలో గురువారం మధ్యాహ్నం రాష్ట్ర ఎంఎస్‌ఎంఈ, ఎన్‌ఆర్‌ఐ, సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు విద్యార్థులతో కలిసి భోజనాలు చేశారు. ముందుగా హాస్టల్ విద్యార్థులతో మాట్లాడి, పరిస్థితిని తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని చక్కగా చదవాలని సూచించారు. ఈ సందర్భంగా కొంత మంది విద్యార్థులు తమకు క్రీడాపరికరాలు, ఆర్‌ఓ ప్లాంటు మంజూరు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి శ్రీనివాస్ వాటిని అందిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేస్తామని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి శ్రావణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

తెంటు జయప్రకాష్ జయంతి


తెంటు జయప్రకాష్ విగ్రహానికి పూలమాల వేస్తున్న బేబీనాయన, లక్ష్మంనాయుడు

బాడంగి: మండలంలో మాజీ ఎమ్మెల్యే తెంటు జయప్రకాష్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బేబీనాయన హాజరై తెంటు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మంనాయుడు, తెంటు సతిమణి సత్యవతమ్మ, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

18న రక్తదాన శిబిరం


మొక్కలు పంపిణీ చేస్తున్న చిరంజీవి అభిమాన సంఘ నాయకులు

రాజాం: మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని గురువారం స్థానిక ఎస్సీ బాలికల వసతిగృహంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఇండియాన్ రెడ్‌క్రాస్ ఛైర్మన్ కొత్తాసాయి ప్రశాంత్‌కుమార్, జాతీయ యువజన అవార్డు గ్రహీత పెంకి చైతన్యకుమార్, వసతిగృహ వార్డెన్ నాగలక్ష్మి ఈ కార్యక్రమంలో పాల్గొని, మొక్కలు నాటారు. రాజాం పర్యావరణ పరిరక్షణా సమితి అధ్యక్షుడు ఆర్‌వీజే నాయుడు, చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యుడు కె.జనార్దన్, సెక్రటరీ బి.రమణ అభిమానులు పాల్గొన్నారు.

● మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా ఈనెల 18వ తేదీన స్థానిక విద్యానికేతన్ పాఠశాలలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్టు చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షుడు కె.జనార్దన్, బి.రమణ, మెగా ఫ్యామిలీ సేవకుడు జి.కొండరావులు ఒక ప్రకటనలో తెలిపారు. 17న కొండంపేట అనాథ వృద్ధాశ్రమంలో అన్న దాన కార్యక్రమం, రాణావీధి శివాలయంలో పేదలకు ఆహార పొట్లాలు పంపిణీ, 22న తాజ్ బేకరీ ఆవరణలో కేక్ కటింగ్ ఉంటాయని చెప్పారు.

నేడు జిల్లాకు ఆర్‌పీ సిసోడియా రాక

కలెక్టరేట్, ఆగస్టు 15: రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ సిసోడియా శుక్రవారం జిల్లాకు రానున్నారు. ఉదయం 11 గంటలకు భోగాపురం చేరు కుని తహసీల్దార్, రిజిస్ట్రార్ కార్యాలయాల్లో భూ రికార్డులను పరిశీలిస్తారు. అనంతరం వివిధ గ్రామాలు సందర్శించి భూముల రికార్డులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు. మధ్యాహ్నం కలెక్టర్ కార్యాలయంలో తహసీల్దార్లు, రిజిస్ట్రార్‌లతో సమావేశం కానున్నారు. ఆ తర్వాత భూ సమస్యలపై ప్రజల నుంచి వినతులు కూడా స్వీకరిస్తారని కలెక్టర్ అంబేడ్కర్ తెలిపారు.

గంజాయి విక్రయదారుల అరెస్టు


నిందితులతో సీఐ శ్రీనివాస్

విజయనగరం క్రైం: టూ టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలోని వైఎస్సార్‌నగర్ రైల్వేట్రాక్ సమీపంలో అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని 4 కిలోల 300 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్టు సీఐ శ్రీనివాసరావు తెలిపారు. సీఐ, ఎస్‌ఐ మురళీకి వచ్చిన సమాచారం మేరకు సిబ్బందితో వైఎస్సార్ నగర్ ప్రాంతానికి చేరుకోగా, ఒడిసా రాష్ట్రం పూరీ జిల్లా గుడిసాహి గ్రామానికి చెందిన జగన్నాథం, విశాఖ జిల్లా అరుకువేలీకి చెందిన ధనలక్ష్మి, విజయనగరం దాసన్నపేటకి చెందిన తంగేటి శరత్ పట్టుబడ్డారు. వీరి నుంచి గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కి తరలించినట్టు సీఐ శ్రీనివాసరావు తెలిపారు.

టీడీపీ, జనసేన శ్రేణుల మధ్య వివాదం

భోగాపురం, ఆగస్టు 15: మండలం పాత చెరకుపల్లి గ్రామంలో జనసేన టీడీపీ నాయకుల మధ్య గురువారం జరిగిన తగాదాలో టీడీపీ కార్యకర్తకు గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం గ్రామంలో ప్రాథమిక పాఠశాలను అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. స్వతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామ నాయకులంతా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సొంత భవనం కోసం అన్ని పార్టీల వారు చర్చించుకుంటున్నారు. ఈ క్రమంలో పాఠశాల ఏర్పాటుకు సంబంధించి టీడీపీ ఇన్‌చార్జి దగ్గరకి వెళ్దామని టీడీపీ కోరడంతో ఎమ్మెల్యే దగ్గరకి వెళ్లాలని జనసైనికులు వాదించారు. దీంతో టీడీపీకి చెందిన రిక్కా తోగులరెడ్డిపై జనసైనికుడు దుర్గాప్రసాదు దాడి చేసి గాయపరిచాడు. వెంటనే క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం విజయనగరం ఆసుపత్రికి తరలించారు. బాధితుడు తోగులరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్‌ఐ సూర్యకుమారి తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

భోగాపురం: భోగాపురం సమీపంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టరును స్వాధీనం చేసుకొని డెంకాడ మండలం బంటుపల్లికి చెందిన బమ్మి రమణపై కేసు నమోదు చేసినట్టు సీఐ ఎ.రవికుమార్ గురువారం తెలిపారు. డెంకాడ మండలం బంటుపల్లి వైపు నుంచి భోగాపురానికి అక్రమంగా ఇసుక లోడుతో ట్రాక్టర్ వస్తున్నట్టు గుర్తించి కేసు నమోదు చేశామన్నారు.

నాగావళి మింగేస్తోంది


రుషింగిలో నాగావళి లో కలిసిపోతున్న పంట భూములు

వంగర: నాగావళి నదీ తీరంలో రాజులగుమ్మడ, వీఆర్‌పేటతో తదితర గ్రామాల్లో గ్రోయిన్స్ లేకపోవటంతో పంట భూములను నాగావళి మింగేస్తోంది. గతం లో ఇక్కడ గ్రోయిన్స్ ఉండేవి. హుద్‌హుద్ సమయంలో గ్రోయిన్స్ కొట్టుకుపోవడంతో రుషింగి, తలగాం, శివ్వాం వైపు నదీ ప్రవాహం పెరుగుతోంది. తోటలు నదీ గర్భంలో కలిసిపోతున్నాయి. మరింత ముప్పు సంభవించకముందే రక్షణ చర్యలు చేపట్టాలని అధికార యంత్రాంగాన్ని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

అధికారులకు ప్రశంసాపత్రాలు, అవార్డులు అందజేసిన మంత్రి సంధ్యారాణి

ఉత్తమ సేవకులకు గుర్తింపు

పార్వతీపురం, ఆంధ్రజ్యోతి: జిల్లాలోని ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగంగా ఉత్తమ సేవలు అందించిన అధికారులకు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అవార్డులు, ప్రశంసాపత్రాలను పంపిణీచేశారు. పార్వతీపురం జూనియర్ కళాశాల క్రీడా మైదా నంలో గురువారం నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవంలో జిల్లాలో 30 మంది ఉన్నతాధికారులకు 333 మంది వివిధ శాఖల అధికా రులు, సిబ్బంది ప్రశంసాపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎస్పీ మాధవరెడ్డి, జాయింట్ కలెక్టర్ శోభిక, డీఆర్వో కేశవనాయుడుతోపాటు పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



కె.రామచంద్రరావు, పీడీ, డుమా | ఆర్.శివ ప్రసాద్, డీఎస్‌వో | ఎం.దేవుళ్లనాయక్, జిల్లా సివిల్ సప్లై మేనేజర్ | కె.రాబర్ట్‌పాల్, జిల్లా వ్యవసాయాధికారి | వీవీ రమణ, ఆర్డీవో, పాలకొండ | కె.హేమలత, ఆర్డీవో, పార్వతీపురం | జి.కేశవనాయుడు, డీఆర్వో



జేసీ శోభికాకు అవార్డు అందజేస్తున్న మంత్రి సంధ్యారాణి



మహేంద్రకుమార్, జీసీసీ డివిజనల్ మేనేజర్ | తిరుపతినాయుడు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ | డాక్టర్ వినోద్‌కుమార్, జిల్లా ఎంసీహెచ్ టీబీ ఎయిడ్స్ లెప్రసీ అధికారి | శాంతీశ్వరరావు, ఏఈఈ, గిరిజన ఇంజనీరింగ్ | ఎం.శశికుమార్, జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారి | సాయికుమార్, జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి | బి.సత్యనారాయణ, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి | కృష్ణాజీ, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి | డాక్టర్ వాగ్దేవి, డీసీహెచ్ఎస్ | ఎల్.రమేష్, డీపీఆర్వో | వై.సత్యంనాయుడు, ఇన్‌చార్జి పీడీ, డీఆర్‌డీఏ



జి.నవీన్, ఈడీఎం, కలెక్టరేట్ | చంద్రమౌళి, డీటీ, పార్వతీపురం | కె.కేశవ, ఏపీవో బలిజిపేట | డి.శివ, డేటా ఎంట్రీ ఆపరేటర్ సమగ్ర శిక్ష | పి.రోజా, సీనియర్ అసిస్టెంట్ సమగ్ర శిక్ష | పి.రామోజీరావు, డీపీఆర్వో ఆఫీస్ | నాగభూషణరావు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ | డాక్టర్ వై.పద్మజ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ | కె.ఆదిత్యకుమార్, సీడీఎం, కలెక్టరేట్ | బి.శివజగన్మోహన్, సీసీ టు కలెక్టర్ | సునీల్ సరోన్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ | ఓ.దిలీప్‌కిరణ్, అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్



బెలగాం: జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎస్పీ మాధవరెడ్డి



పార్వతీపురంటౌన్: జిల్లా కోర్టు ఆవరణలో జెండా ఎగురవేస్తున్న రెండో అదనపు జిల్లా న్యాయాధికారి దామోదరరావు



కురుపాం రూరల్: కోర్టు ఆవరణలో జెండా ఎగురవేస్తున్న న్యాయాధికారి సౌమ్యా జోస్పిన్



పార్వతీపురంటౌన్: జెండా ఎగురవేస్తున్న పార్వతీపురం ఎమ్మెల్యే విజయచంద్ర



గుమ్మలక్ష్మీపురం:జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి



సీతంపేట: ఐటీడీఏలో జెండా ఆవిష్కరిస్తున్న పాలకొండ ఎమ్మెల్యే జయకృష్ణ



జియ్యమ్మవలస: తహసీల్దార్ కార్యాలయం వద్ద ..



వీరఘట్టం: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ సత్యనారాయణ



పార్వతీపురం కలెక్టరేట్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ శ్యాంప్రసాద్

ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

జిల్లాలో గురువారం పంద్రాగస్టు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, జిల్లా కేంద్రంలో ప్రధాన కార్యాలయాల వద్ద జాతీయజెండా ఎగురవేశారు. ఉత్తమ సేవలందించిన వారికి సన్మానించారు. కాగా పార్వతీపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో ఏర్పాటుచేసిన వివిధ శాఖల స్టాల్స్, శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. విద్యా, జిల్లా గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి పారుదలశాఖలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు లభించాయి.

-ఆంధ్రజ్యోతి బృందం



పార్వతీపురం ఐటీడీఏలో జెండాను ఆవిష్కరిస్తున్న ఇన్‌చార్జి పీవో శోభిక



సీతానగరం: తహసీల్దార్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం



సాలూరు: మునిసిపల్ కార్యాలయంలో..



పాచిపెంట: తహసీల్దార్ కార్యాలయం వద్ద పతాకావిష్కరణ చేస్తున్న తహసీల్దార్ రవి



బలిజిపేట పోలీస్‌స్టేషన్ ఆవరణలో జెండాను ఎగురవేస్తున్న దృశ్యం



కొమరాడ: ఎంపీడీవో కార్యాలయంలో...



గరుగుబిల్లి: కొత్తపల్లిలో జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం



భామిని: తహసీల్దార్ కార్యాలయంలో



సాలూరు రూరల్: మామిడిపల్లిలో విద్యార్థుల విన్యాసాలు



పాలకొండ: జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం



మక్కువ: ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో



పార్వతీపురంటౌన్: మూడో బహుమతి సాధించిన జిల్లా గ్రామీణ నీటి పారుదల శాఖ శకటం

శ్రీవిజయ ఆసుపత్రి ఎండీకి అవార్డు

పాలకొండ: పాలకొండలోని శ్రీవిజయ ఆసుపత్రి ఎండీ దూబ పద్మావతి ఉత్తమ సేవా అవార్డు అందుకున్నారు. జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎస్పీ మాధవరెడ్డి చేతులమీదుగా ఆమె అవార్డు అందుకున్నారు. ఆస్పత్రి సిబ్బంది హర్షం వ్యక్తంచేశారు.



అవార్డు అందుకుంటున్న పద్మావతి

మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సస్పెన్షన్

పార్వతీపురం, ఆంధ్రజ్యోతి/మక్కువ: మక్కువ మండలం ములక్కాయవలస మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేస్తూ ఆర్జేడీ ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల జరిగిన స్కూల్ కమిటీ మేనేజ్‌మెంట్ ఎన్నికలకు సంబంధించి పసుపు చొక్కా వేసి పాఠశాలకు కొంతమంది పిల్లల తల్లిదం డ్రులు వెళ్లారు. కాని పసుపు చొక్కా ధరించి వెళ్లిన వారిని చొక్కా విప్పేసి రావాలని ప్రిన్సిపాల్ ఆదే శించారు. ఈవిషయంపై మంత్రి గుమ్మడి సంధ్యారాణి విచారణకు ఆదే శించారు. విచారణ నివేదికను కలెక్టర్ శ్యాం ప్రసాద్‌కు అందించగా వెంటనే ప్రిన్సి పాల్‌ను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

ఖాళీ బిందెలతో నిరసన

పాలకొండ: పట్టణంలోని గారమ్మకాలనీ మహిళలు తాగునీటి కోసం ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, తాగు నీరు రహదారులు, వీధి దీపాలు సమస్యలు తక్షణమే పరిష్కారం కోసం అధి కార యంత్రాంగం జోక్యం చేసుకోవాలని, లేకుంటే ఐక్య ఉద్యమాలు చేపడ తామని తెలిపారు.

గ్రీన్ అంబాసిడర్లకు సన్మానం

సాలూరు రూరల్: కూర్మరాజుపేట పంచాయతీలోని గ్రీన్‌అంబాసిడర్లు పల్లి కల లక్ష్మి, బూరాడ లక్ష్మణరావు,దివాకళ థామస్‌లను, సీనియర్ సిటిజన్ కొర్రాయి సూర్యనా రాయణకు సర్పంచ్ ఆముదాల నళిని గురువారం సన్మానించారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు ఆముదాల పరమేశు పాల్గొన్నారు.

పార్వతీపురంలో భారీ వర్షం

పార్వతీపురం టౌన్: పార్వతీపురం గురువారం రాత్రి ఏడు నుంచి పది గంటల వరకు భారీ వర్షం కురిసింది.దీంతో ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలి, బీఎస్ఎన్ఎల్ కార్యాలయం వరకు, మేదర వీధి కూడలి నుంచి చిన్నకుమ్మరి వీధి వరకు ప్రధాన రహదారికి ఇరువైపులా వర్షం నీరు నిలిచిపోవడంతో వాహనచోదకులు అవస్థలకు గురయ్యారు. ప్రధాన రహదారిలోని వర్షపు నీరు నిలిచిపోవడంతో నివాసితులు, వ్యాపారులు ఇబ్బందిపడ్డారు.



జిల్లా కేంద్ర ప్రధాన రహదారిలో నిలిచిన నీరు

డాగ్ స్క్వాడ్ బృందాల ప్రదర్శన

పార్వతీపురంటౌన్: పార్వతీపురంలో స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని సమాజ రక్షణలో పాలు పంచుకుంటున్న క్లూస్ టీమ్, బాంబు, మాదక ద్రవ్యాల రవాణాను పసి గట్టడంలో కీలక పాత్ర పోషిస్తున్న డాగ్ స్క్వాడ్ బృందాల ప్రదర్శన ఆహూతులను ఆకట్టుకున్నాయి. డాగ్ స్క్వాడ్ చేసిన విన్యాసాలకు మంత్రి సంధ్యారాణి, పోలీసు శాఖను అభినందించారు.



వండువలో గాంధీ విగ్రహావిష్కరణ

వీరఘట్టం: వండువ జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం శొంఠ్యాన తమ్మినాయుడు జ్ఞాపకార్థం కుమారుడు లక్ష్మణనాయుడు ఏర్పాటుచేసిన గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్య క్రమంలో స్కూల్ కమిటీ ఛైర్మన్ సంతోష్‌కుమార్, వైస్ ఛైర్మన్ గణపతి, హెచ్‌ఎంలు సూర్యనారాయణ పాల్గొన్నారు.

భగ్గుమన్న పూల ధర

సాలూరు రూరల్: మార్కెట్లో ఎన్నడూలేని విధంగా పువ్వుల ధరలకు భగ్గుమన్నాయి. శుక్రవారం వరలక్ష్మి వ్రతంకావడంతో గురువారం సాలూరు మార్కెట్‌లో పువ్వుల ధరలు అమాంతంగాపెంచేశారు. చామంతి,బంతి పువ్వులు రూ. 20కి మూడు మాత్రమే విక్రయించారు.

రేపు విద్యుత్ నిలుపుదల

భామిని: భామిని, గురండి సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 8మధ్యాహ్నం 2గంటల వరకు మరమ్మతులు, జంగిల్ క్లియరెన్స్ చేస్తుండడంతో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాసరావు తెలిపారు.

గిరిజనులు విద్యకు ప్రాధాన్యమివ్వాలి

సాలూరు రూరల్: గిరిజనులు విద్యకు ప్రాధాన్యమివ్వాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్పీ భంజ్‌దేవ్ పిలుపునిచ్చారు.గురువారం తోణాం గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపిన టాపర్స్‌కు అలక్‌నారాయణ భంజ్‌దేవ్ ప్రతిభ పురస్కార నగదు బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆదియ్యదండి శ్రీనివాసరావు, సాంబశివరావు, రజని,హెచ్‌ఎం సింహాచలం, వార్డెన్ లచ్చయ్య పాల్గొన్నారు.